GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 353 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం : ఆగస్టు-15-2024 | పేజీలు : 3

విలేకరులు కావలెను.

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.

Regd. No. 100/20

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

# నా పోటీ ప్రపంచంతోనే..



- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- కాగ్నిజెంట్ సంస్థ కొత్త క్యాంపస్ ప్రారంభం

**టీ మీడియా, ఆగస్టు 14, హైదరాబాద్:**

తన పోటీ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో కాదని%ొ% తన పోటీ ప్రపంచంతో అన్నారు ముఖ్యమంత్రిరేవంత్రెడ్డి. ఏపీలోప్రభుత్వం మారగానేతెలంగాణకుఆంధ్రప్రదేశ్నుంచిపోటీఉంటుందని, హైదరాబాద్ను ంచి పెట్టుబడులుతరలిపోతున్నా యనిమాట్లాడారనిరేవంత్రెడ్డి ే ఎర్కొన్నారు. అయితేతమపోటీ.రాష్ట్రాలతోకాదనితనపోటీప్రపంచంతోఅన్నారు. హైదరాబాద్ లోని కోకాపేటలో కాగ్నిజెంట్ సంస్థ కొత్త క్యాంపస్‌ను మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి మాట్లాడుతూతన వద్ద హైదరాబాద్ నగరమే ఉందన్నారు .తమ విదేశీ పర్యటన ద్వారా తెలంగాణకు రూ.31,500 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. తాము పక్షం రోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియాలలో పర్యటించామన్నారు. హైదరాబాద్ రెండో రింగ్ రోడ్డు ప్రాంతంలో మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు ద్వారా సెమీ అర్బన్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. నిజాంలు హైదరాబాద్ నగరాన్ని నిర్మిస్తే, బ్రిటిషర్స్ కాలంలో సికింద్రాబాద్‌ను నిర్మించారన్నారు. 1992లో నేదురుపల్లి జనార్దన్ రెడ్డి ఐటీ సెక్టార్ కోసం పునాదిరాయి వేశారని, ఆ తర్వాత ఆ కార్యక్రమం ఆగిపోతే%ొ% చంద్రబాబు వచ్చాక హైటెక్ సిటీని నిర్మించారన్నారు. హైటెక్ సిటీ నిర్మాణంతో హైదరాబాద్ నగరానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయన్నారు. చంద్రబాబు, వైఎస్ సైబరాబాద్‌ను మూడో నగరంగా నిర్మించారన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్%ొ% మూడు నగరాలు ఉన్నాయన్నారు. కులీకుతుబ్ షా మొదలు చంద్రబాబు వరకు ప్రతి ఒక్కరు హైదరాబాద్ నగర అభివృద్ధి విషయంలో రాజీపడలేదన్నారు. సిద్ధాంతపరంగా, రాజకీయంగా విభేదాలు, భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ హైదరాబాద్‌పై ఆ ప్రభావం పడకుండా చూశారన్నారు. అలాంటి విధానాలు కొనసాగించాలని తాము భావిస్తున్నామన్నారు. ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయానికి కూతవేటు దూరంలో తమ ప్రభుత్వం నాలుగో నగరాన్ని నిర్మించాలని నిర్ణయించిందన్నారు. అమెరికా, సౌత్ కొరియా సహా విదేశాలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని, వాటికి ఈ నాలుగో నగరం వేదిక అవుతుందన్నారు. ఈ నగరం అభివృద్ధి చెందాలంటే%ొ% అలాగే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం కావాలంటే ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలన్నారదేశంలోనే అత్యధిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే కాగ్నిజెంట్ వంటి సంస్థలు ఉన్నాయన్నారు. తాము పక్క రాష్ట్రాలతో పోటీ పడే ఆలోచనను పక్కన పెట్టి ప్రపంచంతో పోటీ పడే విధానంతో ముందుకు సాగుతున్నామన్నారు. పక్క రాష్ట్రాలతో తమకు పోటీ లేదన్నారు. పక్క రాష్ట్రాల వద్ద హైదరాబాద్ వంటి నగరం లేదన్నారు. అన్నింటికంటే ఇక్కడున్న సానుకూల పరిస్థితులు ఎక్కడా లేవన్నారు. తమ వద్ద అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయన్నారు.



# నేడు మూడో విడత రుణమాఫీ

- వైరా బహిరంగ సభలో జమ చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి
- రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు రుణాలకు వర్తింపు



**టీ మీడియా,ఆగస్టు 14,హైదరాబాద్‌బ్యూరో :**

రుణమాఫీ మూడో విడత కింద గురువారం ఖమ్మం జిల్లా వైరాలో జరిగే బహిరంగ సభలో రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ మేరకు రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయనున్నారు. ఈ నెల 2వ తేదీన అమెరికా, దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లిన సీఎం బుధవారం హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. గతనెల 18న రుణమాఫీ ప్రారంభం కాగా ఇప్పటివరకు రెండు విడతల్లో రూ.1.50 లక్షల వరకు రుణమాఫీ కింద 17.55 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.12,224 కోట్లు ప్రభుత్వం జమ చేసింది. రూ.2 లక్షల వరకు రైతుల పంట రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కాగా అధికారంలోకి వచ్చిన తర్వాత 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు ఉన్న రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆ మేరకు రుణమాఫీని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ క్రమంలోనే తాజాగా మూడో విడత రుణమాఫీ చేయనుంది. అయితే రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణం తీసుకున్న రైతులు.. ఆ అదనపు మొత్తాన్ని ముందుగా బ్యాంకులకు చెల్లిస్తేనే వారికి రూ.2 లక్షల రుణమాఫీ వర్తింపజేస్తామని గతంలో ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణం తీసుకున్న రైతులు ఎంతమంది ఆ అదనపు మొత్తాలను చెల్లించారు? ఇంకా ఎంతమంది చెల్లించాల్సి ఉంది? చెల్లించని వారికి ఇప్పుడు రుణమాఫీ కాకపోతే తర్వాత చేస్తారా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

# కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారికీ గృహజ్యోతి వర్తింపు

- జెన్ కోలో టెక్నికల్ కమిటీ వేయండి
- విద్యుత్ సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి

**టీ మీడియా, ఆగస్టు 14, హైదరాబాద్ :**

విద్యుత్ ఉత్పత్తి విషయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. మహాత్మ జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ట్రాన్స్ కో, జెన్ కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా జెన్ కో నిర్వహించే విద్యుత్తు ఉత్పత్తి రంగ సంస్థల్లో ఏర్పడే సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి త్రిసభ్య కమిటీ వేయాలని సూచించారు. విద్యుత్ ఉత్పత్తి రంగ సంస్థల్లో ఏర్పడే సాంకేతిక సమస్యలను ఈ కమిటీ క్షేత్రస్థాయికి వెళ్లి అధ్యయనం చేసి పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి నివేదిక ఇవ్వాలని చెప్పారు. వారిచ్చిన నివేదిక ఆధారంగా జెన్ కో సీఎండీ నిర్ణయం తీసుకుని విద్యుత్తు ఉత్పత్తికి అంతరాయం రాకుండా చూడాల్సిందిగా ఆదేశించారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్ -1లో జనరేటర్ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులు చేయాలా? %ొ%లేక కొత్తది కోనుగోలు చేయాలా? అనే అంశాన్ని టెక్నికల్ కమిటీకి పరిశీలిస్తోందని అన్నారు. డిసెంబర్ 2023కు ముందు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల అమలుకు సంబంధించి తప్పనిసరిగా ఈ ప్రభుత్వానికి నివేదించాలని ఈ సందర్భంగా అధికారులకు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. నిర్ణయాలను అమలు చేసే సమయంలో సీఎండీలు తప్పనిసరిగా ఎనర్జీ సెక్రెటరీని సంప్రదించాలని సూచించారు. జల విద్యుత్ కేంద్రాల్లో సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ఇందులో ఎలాంటి ఆలసత్వం వహించవద్దని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం గురించి ఆరా తీశారు. గృహజ్యోతి పథకానికి అర్హులై ఉండి గతంలో దరఖాస్తు చేసుకోని వారికి తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించి గృహ జ్యోతి పథకాన్ని వారికి వర్తింపచేయాలని అధికారులను



ఆదేశించారు. ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో 227 సబ్ స్టేషన్ల నిర్మాణానికి ప్రక్రియ మొదలైందని చెప్పారు, అందులో 113 సబ్ స్టేషన్లకు స్థల సమస్య లేదని మిగతా వాటికి స్థలాలు కలెక్టర్లు కేటాయించాల్సి ఉందని చెప్పారు. కాళేశ్వరం, ఇతర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్ని మెగావాట్ల విద్యుత్ ను ఉపయోగిస్తున్నారు? అందుకు ఎంత మేర ఖర్చు అవుతోందో మొత్తం వివరాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు స్పష్టంగా చెప్పారు. ఈ సమస్య సమావేశంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



# 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎర్రకోట ముస్తాబు

**టీ మీడియా, ఆగస్టు 14, న్యూఢిల్లీ :**

78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఢిల్లీలోని ఎర్రకోట అందంగా ముస్తాబవుతోంది. ఈ వేడుకలకు దాదాపు 6 వేల మంది ప్రత్యేక అతిథులు రానున్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడి జాతీయ జెండాను ఆవిష్కరించిన తర్వాత జాతినుద్దేశించి ప్రసంగిస్తారు. వివిధ రంగాల్లో రాణించిన, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందినవారిలో కొందరిని కేంద్రం ప్రత్యేక అతిథులుగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించింది. ఇటీవల పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత బృందాలకు కూడా ఆహ్వానం పంపింది. ఎర్రకోట వేదికగా గురువారం జరగనున్న 78వ స్వాతంత్ర్య వేడుకలకు దాదాపు 400 మంది పంచాయతీరాజ్ సంస్థల మహిళా ప్రతినిధులను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించినట్లు సంబంధిత మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. సుమారు 45 మంది 'లఖ్‌పతీ దీదీలు', 30 మంది 'డ్రోన్ దీదీల'ను కూడా ఆహ్వానించినట్లు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు.

# ఐపీఎస్ ఆఫీసర్లపై డీజీపీ ఫుల్ సీరియస్..

**16 మంది పేర్లతో కూడిన మెమోలు జారీ**

**టీ మీడియా,ఆగస్టు 14, అమరావతి:**

ఏపీలో పోస్టింగ్‌లకు దూరమై వెయిటింగ్‌లో ఉన్న ఐపీఎస్ అధికారులపై ఫుల్ సీరియస్‌గా ఉన్నారు డీజీపీ. పోస్టింగ్ లేకపోవడంతో ఆఫీసుకు రాకుండా కాలక్షేపం చేస్తున్న ఐపీఎస్‌లకు బిగ్ షాక్ ఇచ్చారు. హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో లేని వారికి మెమోలు జారీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న అధికారులు ప్రతిరోజూ ఉదయం పదికల్లా ఆఫీసుకు రావాలని స్ట్రిక్ట్‌గా ఆదేశాలు జారీ చేశారు. ఇక పోస్టింగ్ లేకపోవడంతో.. పత్తా లేకుండా పోయిన డీజీ స్థాయి నుంచి పలు హోదాల్లో ఉన్న ఐపీఎస్‌లు ఈ జాబితాలో ఉన్నారు. మొత్తం 16 మంది పేర్లతో కూడిన జాబితాతో డీజీపీ మెమో జారీ అయ్యింది. వెయిటింగ్‌లో ఉన్న ఐపీఎస్ అధికారుల్లో పీఎస్సార్ ఆంజనేయులు, సునీల్ కుమార్ డీజీపీ స్థాయి అధికారులు. సంజయ్‌ది అడిషనల్ డీజీ స్థాయి. కాంతి రాణా, కొల్లి రఘురామిరెడ్డి, పాలరాజు ఐజీలు. అమ్మిరెడ్డి, విజయరావు, విశాల్ గున్ని డీఐజీలు. రవిశంకర్ రెడ్డి, రిషాంత్ రెడ్డి, రఘువీరా రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, జాషువా, కృష్ణకాంత్‌పటేల్, అన్బురాజన్ ఎస్పీ స్థాయి అధికారులు. వీరంతా వెయిటింగ్‌లో ఉన్నారు. వీరందరికి ఏపీ డీజీపీ నోటీస్ ఇషఠ్య చేశారు. ప్రతి రోజు ఉదయం 10 గంటలకు వచ్చి సాయంత్రం వరకు డీజీపీ ఆఫీస్‌లో ఉండాలని నోటీస్ సర్వ్ చేశారు. వెయిటింగ్ హాల్‌లో ఉన్న రిజిస్టర్‌లో సంతకం చేయాలని సూచించారు




పాఠకులకు, ప్రకటనకర్తలకు
మిత్రులకు, శ్రేయోభిలాషులందరికీ
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ఆహ్వానము

ఆగష్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉదయం గం. 8:30 ని॥లకు ఖమ్మం మామిళ్ళగూడెం పోస్టల్ కాలనీ రోడ్‌లోని "టీ మీడియా కార్యాలయం" నందు జాతీయ జెండా ఆవిష్కరణ కలదు. కావున అందరూ తప్పక హాజరు కాగలరు.

ఇట్లు
టీ మీడియా కుటుంబం

# సీతారామ ప్రాజెక్టు చుట్టూ రాజకీయం

- కొనసాగుతున్న క్రెడిట్ వార్..



**టి మీడియా, ఆగస్ట్ 14,హైదరాబాద్:**
సీతారామ ప్రాజెక్టు చుట్టూ రాజకీయం నడుస్తోంది. ఆగస్టు 15 న సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టును ప్రారంభిస్తున్నారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య క్రెడిట్ వార్ నడుస్తోంది. ప్రాజెక్టు పూర్తి చేసిన ఘనత తమదేనని.. తాము కట్టిన ప్రాజెక్టు?కు మీరు రిబ్బన్ కటింగ్ అంటూ మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. తాము ఏమి చేసినా రైతులు, ప్రజలు కోసమే చేశామని క్రెడిట్ కోసం పాకులాడలేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో మీది, నాదీ అంటూ ఉండదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలో చేపట్టిన సీతారామ ప్రాజెక్టు? చుట్టూ రాజకీయం నడుస్తోంది. ప్రాజెక్టు పూర్తి చేసింది మేమంటే..మేము అని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు చెప్పుకుంటున్నారు. ప్రాజెక్టుపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య క్రెడిట్ వార్ నడుస్తోంది. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేననీ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. ఈ ప్రాజెక్టును అడ్డుకోవడానికి కాంగ్రెస్ కోర్టులో కేసులు వేసినా.. అన్ని అవరోధాలు అధిగమించి పూర్తి చేశామని ఆయన తెలిపారు. 95 శాతం పనులు పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అయితే ఆ క్రెడిట్ కోసం కాంగ్రెస్ మంత్రులు పోటీ పడుతున్నారని విమర్శించారు. ఇతరుల ఘనతను తమదిగా చెప్పుకునే భావదారిద్ర్యం నుంచి కాంగ్రెస్ బయటపడాలని ఘాటుగా విమర్శించారు. 2004 నుంచి 2014 వరకు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉండి.. ప్రాజెక్టుకు కనీసం అనుమతులు కూడా తీసుకురాలేదన్నారు. రైతులు అవసరాల కోసం ప్రాజెక్టును రీ డిజైన్ చేసి అయకట్టును 3 లక్షల ఎకరాల నుంచి 6.7 లక్షల ఎకరాలకు పెంచామన్నారు. నీటి సామర్థ్యాన్ని 27 నుంచి 67 టీఎంసీలకు పెంచామని తెలిపారు. కేసీఆర్ కేంద్రం నుంచి అనుమతులు తీసుకువచ్చారన్నారు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీతారామ ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో 18 వేల కోట్లకు అంచనాలు పెంచి అవినీతికి పాల్పడ్డారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భావోద్వేగం కు గురయ్యారు. ప్రెస్ మీట్?లో మంత్రి తుమ్మల కన్నీరు పెట్టుకున్నారు. తన 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో టికెట్, పదవులు కోసం ఎవరినీ అడగలేదని.. అలాగే క్రెడిట్, ప్రచారం కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. పక్కనే గోదావరి ఉన్నా.. వాడుకునే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అన్ని ప్రాంతాలకు నీళ్ళు ఇవ్వాలన్నదే తన సంకల్పం అన్నారు. వైఎస్ హయాంలో ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్ దీనిని చేపట్టారని గుర్తు చేశారు. వైఎస్ మరణంతో ప్రాజెక్టును పట్టించు కోలేదని తెలిపారు. తనకు బీఆర్ఎస్?లోకి ఆహ్వానం వస్తే ప్రాజెక్టు కావాలని ప్రతిపాదన పెట్టినట్లు తెలిపారు. నాటి సీఎం కేసీఆర్ ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేశారన్నారు. రెండో సారి అధికారంలోకి వచ్చినపుడు కేవలం పంపు హౌజ్?లకు మాత్రమే పరిమితం అయ్యిందని.. ఆ తరువాత పట్టించుకోలేదని విమర్శించారు. జూలూరు పాడు టన్నెల్ నిర్ణయం కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తనకు మంత్రిగా అవకాశం వచ్చిందని.. మొదటి రోజే సత్తుపల్లి టన్నెల్ పనులుప్రారంభించానన్నారు. సీఎం, ఇరిగేషన్ మంత్రికి రిక్వెస్ట్ చేస్తే.. రాజీవ్ లింక్ కెనాల్ మంజూరు చేశారన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో.. రైతులు భూములు ఇచ్చారని గుర్తు చేశారు. గత 5 సంవత్సరాలు అధికారంలో ఉండి ఈ ప్రాజెక్టును ఎందుకు ప్రారంభంచలేదని ప్రశ్నించారు. అప్పుడే ప్రారంభించి మీరే క్రెడిట్ తీసుకోవచ్చు కదా అని కౌంటర్ ఇచ్చారు. తాను ప్రచారం కోసం ఎపుడూ ప్రాకులాడ లేదన్నారు. ప్రాజెక్టు మేము చేశామని అంటున్నారు.. ప్రజాస్వామ్యంలో మాది, మీది ఉండదని.. నీ సొంతం, నా సొంతం ఉండదు ఇది ప్రజలది అని తెలిపారు. దీంతో ఇరు పార్టీల మధ్య ప్రాజెక్టు క్రెడిట్ వార్ నడుస్తోంది.

## అయోధ్య రామయ్యను వదలని దొగలు..

- ఆలయ పరిసరాల్లో లైట్లు చోరీ



**టీ మీడియా,ఆగస్టు 14, అయోధ్య:**
ఆలయాల పట్టణం అయోధ్య రామాలయ నిర్మాణం అనంతరం మందిర పరిసర ప్రాంతాలను ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసింది. భక్తిపథం, రామపథం మార్గాల్లో వెదురు స్తంభాలతో కూడిన లైట్లను ఏర్పాటు చేసింది. వాటిలో 3,800 వెదురు స్తంభాల లైట్లను, 36 గోబో ప్రొజెక్టర్ లైట్లను దుండగులు దొంగిలించారు. వీటి విలువ సుమారు రూ.50లక్షల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఆలయ ట్రస్టు పోలీసులకు ఈ నెల 9న ఫిర్యాదు చేయగా, తాజాగా ఇది వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు అయోధ్యలోని రామజన్మభూమి పోలీస్ స్టేషన్‌లో కాంట్రాక్టర్ శేఖర్ శర్మ ఫిర్యాదు చేశారు.రామ్‌పథ్‌లోని చెట్లపై అమర్చిన 3,800 వెదురు లైట్లు, భక్తి పథంలో 36 గోబో ప్రొజెక్టర్ లైట్లు చోరీకి గురైనట్లు ఆలయ ట్రస్టు అధికారులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు పోలీసులు. కాగా, అయోధ్య డెవలప్‌మెంట్ అథారిటీ ఇచ్చిన కాంట్రాక్ట్ ప్రకారం యష్ ఎంటర్‌ప్రైజెస్, కృష్ణ ఆటోమొబైల్స్ సంస్థలు లైట్లను ఏర్పాటు చేశాయి.ఎఫ్ఐఆర్ ప్రకారం రామ్‌పథ్‌లో 6,400 వెదురు లైట్లు, భక్తి పథంలో 96 గోబో ప్రొజెక్టర్ లైట్లను సంస్థలు ఏర్పాటు చేశాయి. "మార్చి 19 వరకు అన్ని లైట్లు ఉన్నాయి. కానీ మే 9 న తనిఖీ తర్వాత కొన్ని లైట్లు కనిపించలేదు. ఇప్పటి వరకు 3,800 వెదురు లైట్లు, 36 ప్రొజెక్టర్ లైట్లను ఎవరో గుర్తుతెలియని దుండగులు దొంగిలించారు" అని శేఖర్ శర్మ తెలిపారు.

## రక్త కొరతను తిరుస్తున్న నేస్తం ఫౌండేషన్



**టీ మీడియా, ఆగస్టు 14, వనపర్తి బ్యూరో :**
ఆపదలో ఉన్న గర్భిణీ స్త్రీలకు ప్రసవ సమయంలో, ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు, ఆపరేషన్ సమయంలో రక్తం చాలా అత్యవసరంగా మారింది. చాలా సందర్భాల్లో రక్తం దొరకక పేషేంట్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి ఎన్నో అత్యవసర సమయంలో నేస్తం ఫౌండేషన్ వారికి తోడుగా నిలిచింది. రక్తం అవసరం అని ఒక్క ఫోన్ కాల్ ద్వారా సమాచారం ఇవ్వగానే వెంటనే ఫౌండేషన్ టీం సభ్యులు వచ్చి ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేస్తున్నారు. ఈ సందర్భంగా నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నరేష్ యాదవ్ మాట్లాడుతూ యువతకు ఒక్క సూచన ఇచ్చారు. మీ యొక్క రక్తం సరదాల కోసం మద్యం మత్తులో ప్రమాదాలకు గురి అవ్వకుండా ఇలా అత్యవసర సమయంలో మరోకరికి రక్తదానం చేసి ప్రాణాదాతలు అవ్వాలని కొరడం జరిగింది.

## అన్నదమ్ములగా కలిసి ఉండాలి



**టీ మీడియా, ఆగస్టు 14, వనపర్తి బ్యూరో :**
బంగ్లాదేశ్లో మైనార్టీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బుధవారం వనపర్తి జిల్లా మొబైల్స్ సంఘం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా వాణిజ్య వ్యాపార సంస్థలు బందు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది .ఈ ర్యాలీ అనంతరం సంఘ పెద్దలు మాట్లాడుతూ మానవత్వాన్ని మర్చిపోయి మతానికి మతోన్మాదానికి బానిసై బంగ్లాదేశ్లో హిందువులపై చేస్తున్న హిందూ మహిళలపై చేస్తున్న మానభంగాలు, హింసలను ఖండిస్తూ ఇది ఇలాగే కొనసాగితే భారతదేశంలో కూడా అల్లర్లు చెలరేగి మతకల్లోలాలు అయ్యే ప్రమాదం ఉంది. శాంతియుతంగానే అన్నదమ్ములగా కలిసి ఉండాలి, కానీ మతోన్మాదుల్లా అరాచకాల వల్ల సామాన్యులు పేదవారు బలి అవుతున్నారు. అనేది అందరూ గుర్తించుకొని అందరూ ఐక్యమత్యంగా సమాజంలో అవగాహన కల్పించాలని కోరారు.

## చిన్నారికి ఆర్ధిక సహకారం

- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్



**టీ మీడియా, ఆగస్టు14, వనపర్తి బ్యూరో :**
కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన 4 సంవత్సరాల చిన్నారి చిటికెల అక్షిత చిటికెల శ్రీనివాసులు పుట్టుకతో మూగ అమ్మాయి ప్రస్తుతం ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ %ఽ% ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 15,000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. భవిష్యత్తులో చిన్నారి అక్షిత చదువుకు అన్ని రకాలుగా అండగా ఉంటానని ఉప్పల వెంకటేష్ అన్న తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం %ఽ% బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుమణి శ్రీశైలం గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ శేఖర్ యాదవ్, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, సిద్ధగోని నరేష్ , తుర్కలపల్లి గ్రామస్తులు రామకృష్ణ ,శేఖర్ గౌడ్, నాగరాజు, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతను కాపాడడం మనందరి బాధ్యత



**టీ మీడియా ,న్యూస్ ఆగస్ట్ 14 ,పెద్దదోర్నాల :**
హర్ ఘర్ తిరంగా అభియాన్. కార్యక్రమంలో పెద్ద దోర్నాల మండలంలోని రామచంద్ర కోట గ్రామంలో ఈరోజు ఆగస్టు 13 తేదీ నుంచి 15వ తేదీ వరకు ఏపీ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాలు మేరకు ప్రకాశం జిల్లా బిజెపి అధ్యక్షులు పీవీ శివారెడ్డి సూచనల మేరకు పెద్ద దోర్నాల మండలంలోని రామ చంద్ర కోట గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. దోర్నాల భాజపా అధ్యక్షులు సురవరం గండి వీరా రెడ్డి జాతీయ జెండాను ప్రతి ఇంటి పైన జెండాను ఎగిరేయాలని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెన్న లక్ష్మిరెడ్డి, కిషన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు అంబటి అల్లు రెడ్డి బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

## యువ వైద్యులు పేదప్రజలకు సేవ చేయాలి

- పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక



**టీ మీడియా, ఆగస్టు వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా ఇప్పుడిప్పుడే వైద్య వృత్తిలోకి వస్తున్న యువ వైద్యులు పల్లెల్లోని పేద ప్రజలకు సేవ చేయాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. ఉక్రెయిన్ దేశంలో వైద్య విద్యను అభ్యసించి వనపర్తి జిల్లాప్రభుత్వ ఆస్పత్రిలో ఇంటర్న్ షిప్ చేస్తున్న యువ వైద్యురాలు డా.రచనను సాహితీ కళా వేదిక సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత వైద్యం మరింత చేరువకావాలని అందుకు నేటితరం వైద్యులు ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వచ్చి సేవలందించాలని పిలుపునిచ్చారు. మెరుగైన వైద్యం అందుబాటులో లేక ఎంతో మంది ప్రాణాలు వదులుతున్నారని ఆయన వివరించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కర%శీ% కృషి చేయాలని శంకర్ గౌడ్ కోరారు. ఉక్రెయిన్ రష్యా యుద్ధ సమయంలో రచనకు ఎన్నో ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా వైద్య విద్యను పూర్తి చేసిందని కొనియాడారు.డా.రచనను కళా వేదిక ప్రతినిధులు శాలువా జ్ఞాపికలతో సత్కరించారు. ఈనాటి కార్యక్రమంలో ఓంకార్, మోడల చంద్ర శేఖర్, బండారు శ్రీనివాస్ గంధం నాగరాజు, రాజ గౌడ్, బైరోజు చంద్ర శేఖర్,సలీం , అస్రా తదితరులు పాల్గొన్నారు.

## హిందూ వాహిని బంద్ ప్రశాంతం



**టీ మీడియా, ఆగస్టు 14, వనపర్తి బ్యూరో :**
స్వాతంత్ర్యం నుండి బంగ్లాదేశ్ లో హిందువులపై హింస హిందూ వాహిని అధ్వర్యంలో వనపర్తి బంద్ ప్రశాంతం.ది. ఒక ప్రధాని స్థానం లో ఉన్న షేక్ హసీనా తన ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసి భారతదేశానికి ఆశ్రయానికి వచ్చింది. ఇంకా సామాన్యుల పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో మనం అర్థం చేసుకోవలసిన అవసరం చాలా ఉంది అంతే కాదు అనేక హిందూ దేవాలయాలు, గృహాలు, వ్యాపారాలు ధ్వంసం చేశారు. పలువురు హిందూ అమ్మాయిలను నగ్నంగా ఊరేగించి మానభంగాలు చేసి అతి కిరాతకంగా చంపేశారు. ఇవాళ దేశం లో కూడా అలాంటి పరిస్థితి కాకూడదు అనే ముందస్తు ఆలోచన తో మన భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వన సీఏఏ చట్టాన్ని అమలు చేస్తుంటే.దాన్ని రాహుల్ గాంధీ కాంగ్రెస్స్ పార్టీ తమ మైనార్టీ ఓటు బ్యాంకు కొరకు వారిని సంతృప్తి పరచడానికి అడ్డుపడడం జరిగింది.

ఇవాళ ఒక వేల చట్టాన్ని అమలు పరచి ఉంటే . బంగళా దేశం లో ఉన్న హిందువులను మనం కాపాడుకునే వాళ్ళం తిరిగి మన దేశానికి తీసుకొని వచ్చి అభ్యుదయానికి శ్రీకారం చుట్టే వాళ్ళం.ఇజ్రాయిల్ పాలస్తీనా దేశాల మధ్య యుద్ధం జరుగుతుంటే ఈ రాష్ట్రం ముస్లిం లు పాలస్తీనా ముస్లిం ల గురించి మాట్లాడే చిత్త శుద్ధి ఉంది కానీ మన దేశ భాగమైన బంగ్లా దేశ్ లో హిందువులను అతి కిరాతకంగా చంపుతుంటే ఈ దేశం లో కానీ రాష్ట్రం లో కానీ ఏ ఒక్క ముస్లిం లుకూడ మన హిందువులకు మద్దతు గా మాట్లాడినా ఉసే లేదు.కావున మన రాష్ట్రం లో కూడా ఎవరైనా చొరబాట్లు దారులు ఉంటే వాళ్ళని గమనించి దేశం నుండి పంపించాలని మన పైన జరుగుతున్న దాడులను ఎప్పటి కపుడు ఐక్యత గా ఖండించాలి అని . ఈ నిరసన ద్వారా వనపర్తి ప్రజానికానికి చెప్పడం జరిగింది.హిందూ వాహిని అధ్వర్యంలో నిర్వహించిన బంద్ సహకరించిన ప్రతి వ్యాపార సంస్థలకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతున్నాను అని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అరుణ్ , అరవింద్ ,నరేష్ పట్టణ కన్వీనర్ నంద , మూర్తి, అర్జున్ ,చంటి ,వినయ్ ,చరణ్ తదితర కార్యకర్తలు పాల్గోన్నారు.

## అక్రమంగామట్టి రవాణా

- తెలుగు గంగ కట్టకు గండి పడే అవకాశం..





**టీ మీడియా, ఆగస్టు 14, మహానంది:**
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో తెలుగు గంగ కాలువ ఆనుకొని ఉన్న భూమిలో గ్రావెల్ అక్రమ తవ్వకాలకు అడ్డాగా మారిపోయింది. అడ్డూఅదుపూ లేకుండా తవ్వకాలు సాగుతున్నా పట్టించుకునే వారు లేకపోవడంతో మాఫియా మరింతగా రెచ్చిపోయి గ్రావెల్ మట్టిని తరలిస్తూ, మూడు పువ్వులు ఆరు కాయలుగా, సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు, రైతులు వాపోతున్నారు.రెవెన్యూ, మైనింగ్, విజిలెన్స్, అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధగా మట్టి గ్రావెల్‌ను తవ్వి తరలించుకుపోతున్నారు. తెలుగు గంగ కాలువ సమీపాన ఉన్న కూడా పట్టించుకోకుండా, ప్రమాదస్థాయి వరకూ గ్రావెల్ తవ్వకాలు సాగిస్తున్నారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదంటు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. గాజులపల్లెలో కొంతమందికి గ్రావెల్ మట్టి తవ్వకాలే ప్రధాన వ్యాపకంగా మారిదని సమాచారం. వీరెవరనేది అధికారులకు తెలిసినా తెలియనట్టు నటిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు.అక్రమార్కులు రాత్రి వేళల్లో జెసిపి మిషన్ ద్వారా తవ్విన గ్రావెల్ మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక ట్రాక్టర్ గ్రావెల్ మట్టిని రూ.1,300లకు అమ్ముకుంటున్నారని స్థానికులు చెబుతున్నారు. గ్రావెల్‌ను అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండానే తరలిస్తున్నా, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారుల మౌనం పలు అనుమానాలకు తావిస్తోందని, బహిరంగంగా అక్రమ రవాణా జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదో తెలపాలన్నారు.వర్షాలు పడితే గండి పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## బాధితులకు అండగా ఉంటాం

- జిల్లా కార్యదర్శి వై.యాకయ్య



**టీ మీడియా, ఆగస్టు15, గోదావరిఖని ప్రతినిధి:**
గోదావరిఖని పట్టణ శివారులోని గంగానగర్ లో మల్లు స్వరాజ్యం కాలనీలో రామగుండం మున్సిపల్ చేపడుతున్న ఎస్టీపి ప్లాంట్ నిర్మాణంలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న బాధితులకు న్యాయం జరిగేంత వరకు సిపిఎం పార్టీ బాధితులకు అండగా ఉంటామని సిపిఎం జిల్లా కార్యదర్శి జిల్లా వై. యాకయ్య, కార్యవర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, మహేశ్వరి తెలిపారు. గంగానగర్ రాజరాజేశ్వరి కాలనీ సమీపంలోని మల్లు స్వరాజ్యం కార్యాలయంలో బుధవారం బాధితులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం మార్చి 18న సిపిఎం పార్టీ భూ పోరాటంలో భాగంగా ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాల కోసం దాదాపు 350 మందితో గంగానగర్ సమీపంలో మల్లు స్వరాజ్యం కాలనీ ఏర్పాటు చేసి ప్రభుత్వ స్థలాలను అక్రమించామని తెలిపారు. చదును చేసి స్థలాల చుట్టూ చీరలతో మొదలైన పోరాటం రేకుల షెడ్ల నిర్మాణం వరకు సాగిందన్నారు. గత ఎమ్మెల్యే నుండి ప్రస్తుత ఎమ్మెల్యే వరకు పేదల భూములపై హామీ ఇవ్వడంతోనే ముందుకు సాగిందని వారు తెలిపారు. ఈ క్రమంలో మున్సిపల్ శాఖ ఇక్కడే 100 కోట్లతో ఎస్టిపి ప్లాంట్ నిర్మాణం చేపట్టడానికి పూనుకోవడంతో పలుదపాలుగా ఎమ్మెల్యే పక్షాన ప్రతినిధులు మహంకాళి స్వామి, దీటి బాలరాజు, మున్సిపల్ కమిషనర్, ఏసిపి, చర్చలు జరిపిన అనంతరం తప్పనిసరి ఇండ్లను కూల్చడం జరిగిందని తెలిపారు. ఈ చర్చల్లో తప్పనిసరి పరిస్థితుల్లో అభివృద్ధికి సహకరిస్తూ 123 ఇండ్లను కూల్చాక తప్పలేదని పేర్కొన్నారు. ఈ చర్చల్లో ఇళ్లను కోల్పోతున్న వారికి మరోచోట స్థలాలను కేటాయిస్తూ ప్రభుత్వ పథకం ఇందిరమ్మ ఇళ్లలో మొదటి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని శాసనసభ్యులు హామీ ఇచ్చారని తెలిపారు. తప్పకుండా ఇల్లు కోల్పోయిన వారికి న్యాయం చేస్తామని సిపిఎం పార్టీ పేదల కోసం పోరాడే పోరాడే పార్టీ అని లంచాల కోసం, పేదల డబ్బులు వాడుకోవడం తెలియదని తెలిపారు. బాధితులు డబ్బులు ఇచ్చిన మాట వాస్తవమేనని కానీ ఒక్క రూపాయి కూడా సొంత స్వలాభానికి వాడుకోలేదని తెలిపారు. స్థలాల చదునుకు కరెంటుకు కార్యాలయం నిర్మాణానికి రెండు బోర్ వెల్కు మాత్రమే ఇవ్వడం జరిగిందని వెల్లడించారు ఎస్టిపి నిర్మాణం కింద ఇండ్లు కోల్పోతున్న వారికి తిరిగి ఇళ్ల స్థలాలు ఇప్పించేంతవరకు సిపిఎం పార్టీ బాధితులకు అండగా ఉండి పోరాటం చేస్తుందని కొంతమంది కావాలని చేస్తున్న తప్పుడు దుష్ప్రచారాన్ని నమ్మొద్దని కోరారు ఈ విలేకరుల సమావేశంలో క్రాంతి కుమార్, భాగ్యలక్ష్మి, సరిత సులోచన రజిత మణెమ్మ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం చోరీ..



**టీ మీడియా, ఆగస్టు 14, మహానంది:**
మహానంది మండలం గాజులపల్లి గ్రామ పరిధిలోని జంగిల్ స్వామి దర్గా దగ్గరలో పొలం పనుల కోసం వెళ్లి ఆపిన రైతు ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారు. రైతు తెలిపిన ప్రకారం..గంగవరం గ్రామానికి చెందిన సిక్కెం కొండన్న అనే రైతు సోమవారం ఉదయం 10 గంటలకు పొలం పనులు నిమిత్తం వెళ్లి 6491 నెంబర్ గల ఫ్యాషన్ ప్రో ద్విచక్ర వాహనాన్ని ఉంచగా, సాయంత్రం తిరిగి వచ్చే సరికి తన ద్విచక్ర వాహనాన్ని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారని తెలిపారు. రైతు కొండన్న ఆరు ఎకరాలు పొలం కౌలుకు తీసుకొని వరి నాట్లు వేశారు. ఆ ప్రాంతంలో చాలామంది రైతులు పొలం పనుల నిమిత్తం వెళ్లి, అదే ప్రదేశంలో వారి ద్విచక్ర వాహనాలు ప్రతి నిత్యం నిలుపుతూ ఉంటారు. ఆ ప్రాంతంలో గతంలో కూడా రాత్రి సమయాల్లో స్టార్టర్లు, పైపులు చోరీకి గురైనట్లుగా రైతులు తెలిపారు. పోలీసులు చర్యలు తీసుకొని తన ద్విచక్ర వాహనాన్ని గుర్తించాలని రైతు కోరుతున్నారు.

## మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం తిరస్కరణ



**టీ మీడియా, ఆగస్టు 14, న్యూఢిల్లీ :**
లిక్కర్ పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కి మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు బుధవారం తిరస్కరించింది. సిబిఐ అరెస్టుపై కేజ్రీవాల్ పిటిషన్‌ను పరిశీలించేందుకు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం అంగీకరించింది. అయితే మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ అంశంపై సిబిఐ ప్రతిస్పందనను తెలపాలని కోరింది. అలాగే ఈ కేసు విచారణను ఆగస్ట్ 23కి వాయిదా వేసింది.ఇటువంటి ప్రత్యేక అరెస్టును బీమా అరెస్టు అని పిలుస్తారు. ఏప్రిల్ 2023లో కేజ్రీవాల్‌ను సిబిఐ విచారించింది. డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఇడి) ఆయనను ఈ ఏడాది మార్చిలో అరెస్ట్ చేసింది. ఇడి కేసులో బెయిల్ ఆదేశాలు కూడా పొందారు. మరికొన్ని గంటల్లో విడుదలకానున్న సమయంలో సిబిఐ అరెస్ట్ చేసింది. ఆయనను అరెస్ట్ చేయడానికి ఎలాంటి కారణం లేదని కేజ్రీవాల్ తరఫున న్యాయవాది ఎ.ఎం సింఘ్వీ తెలిపారు.

## మహిళలు ఎదిగినప్పుడే సమాజం బాగు పడుతుంది

- మంత్రి సీతక్క



**టీ మీడియా, ఆగస్టు 14, హైదరాబాద్ :**
మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం బాగు పడుతుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తాజాగా 11వ స్త్రీ నిధి సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాలకు రూ. 2 లక్షల రుణబీమా, రూ.10 లక్షల ప్రమాద బీమాను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. శ్రీనిధి వల్ల రైతులు, టీ వ్యాపారుల నుంచి విముక్తులయ్యారన్నారు. బ్యాంకులకు వెళ్లాలంటేనే మహిళలు భయపడేవారని, మహిళా సంఘాల నుంచి ఆర్థిక సహాయం అందజేస్తున్నామని వివరించారు. ప్రయివేటు వద్దు ప్రభుత్వమే ముద్దు.. మైక్రో ఫైనాన్స్ సంస్థలు వద్దు.. స్త్రీ నిధి ముద్దు అనే నినాదాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. 500కి గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత ప్రయాణం మహిళల కోసం అమలు చేస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని అవహేళన చేస్తూ వీడియోలు రూపొందించి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మహిళా సాధికారతను తట్టుకోలేక ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## హెడ్ కానిస్టేబుల్‌కు అరుదైన గౌరవం..

- యాదయ్యకు రాష్ట్రపతి గ్యాలంటరీ పతకం



**టీ మీడియా, ఆగస్టు 14, హైదరాబాద్ :**
తెలంగాణకు చెందిన హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్యకు అరుదైన గౌరవం దక్కింది. అత్యంత ప్రతిష్టాత్మక రాష్ట్రపతి గ్యాలంటరీ పోలీసు పతకాన్ని ఆయన దక్కించుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోం శాఖ వివిధ పోలీసు పతకాలను ప్రకటించింది. మొత్తం 1037 మంది పోలీసులకు పతకాలు ప్రకటించగా.. ఇందులో రాష్ట్రపతి గ్యాలంటరీ పతకం అత్యున్నతమైనది. తెలంగాణ పోలీసు శాఖకు చెందిన హెడ్ కానిస్టేబుల్ యాదయ్యను ఈ పతకం వరించడం విశేషం.2022 సంవత్సరంలో ఓ చోరీ కేసులో తెలంగాణ పోలీసు శాఖలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ యాదయ్య అత్యంత ధైర్య సాహసాలను ప్రదర్శించారు. ఇద్దరు దుండగులు ఇషాన్ నిరంజన్, రాహుల్‌ను ప్రాణాలకు తెగించి మరీ సాహసోపేతంగా పట్టుకున్నారు. దుండగులు కత్తితో విచక్షణారహితంగా యాదయ్య.. వీరోచితంగా వారితో పోరాడారు. తీవ్ర రక్తస్రావమైనా వారిని పట్టుకున్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన యాదయ్య.. 17 రోజుల పాటు ఆస్పత్రిలో చికిత్స అనంతరం కోలుకున్నారు. తన ప్రాణాలను లెక్క చేయకుండా దుండగులతో వీరోచితంగా పోరాడి వారిని పట్టుకున్న యాదయ్య ధైర్యసాహసాలకు గుర్తింపుగా 2024 సంవత్సరానికి ఆయన రాష్ట్రపతి గ్యాలంటరీ పతకానికి ఎంపికయ్యారు.రాష్ట్రపతి గ్యాలంటరీ పతకానికి ఎంపికైన సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ యాదయ్యను తెలంగాణ డీజీపీ జితేందర్ ప్రత్యేకంగా సన్మానించారు. ఒక నేరస్థుణ్ణి పట్టుకునేప్పుడు ఏడుసార్లు కత్తిపోట్లకు గురైనా, రక్తమోడుతున్నా ధైర్యసాహసాలు ప్రదర్శించి రాష్ట్రపతి శౌర్య పురస్కారానికి ఎంపికైన ఏకైక పోలీస్ అధికారిగా నిలిచి తెలంగాణకు గర్వకారణమంటూ కొనియాడారు.

## కార్యాలయంలోనే తాగుడు..తూలుడు..



**టీ మీడియా, ఆగస్టు 14,నిజామాబాద్ :**
మందు బాబులం మేము.. మందు బాబులం.. మాకు మేమే మహారాజులం.. అన్న చందంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏకంగా కార్పొరేషన్ జోన్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ సిబ్బంది మద్యం సేవించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాలిలా ఉన్నాయి.. నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్ జోన్ కార్యాలయంలోనే సాయంత్రం ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ సిబ్బంది ఇద్దరూ మద్యం సేవిస్తున్నారు. ఈ క్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మకరంద్ ఆకస్మికంగా కార్యాలయాన్ని తనిఖీ చేయడంతో ఈ తతంగం వెలుగులోకి వచ్చింది.కార్పొరేషన్ సిబ్బంది ఏకంగా కార్యాలయంలోనే మద్యం సేవించడంతో కమిషనర్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కమిషనర్ పూర్తి విచారణ చేపట్టి ఇద్దరు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని విధుల నుండి తొలగించినట్లు బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.

## మెట్రో స్టేషన్ వద్ద ఫ్రీ పార్కింగ్ తొలగింపు




**టీ మీడియా, ఆగస్టు 14,హైదరాబాద్:**
హైదరాబాద్ మెట్రో రైలు యాజమాన్యం మెట్రో స్టేషన్ వద్ద ఫ్రీ పార్కింగ్ తొలగించింది. దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. నాగోల్ మెట్రో స్టేషన్‌లో నిన్నటి వరకు ఉచితంగా ఉన్న పార్కింగ్‌ను తొలగించి.. గంటకు ఓ రేటు చొప్పున రేటు ఫిక్స్ చేసిన యాజమాన్యం పెయిడ్ పార్కింగ్ బోర్డును తగిలించింది. ఇది చూసిన ప్రయాణికులు ఓ రేంజ్‌లో ఫైర్ అవుతున్నారు. ఇప్పటికే మెట్రో చార్జీలు తలకుమించిన పరిణమించాయని, మళ్లీ పార్కింగ్ పేరుతో కొత్తగా దోపడీ మొదలు పెట్టారంటూ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై హెచ్‌ఎంఆర్ వెంటనే స్పందించి ఫ్రీ పార్కింగ్‌ను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో.. పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ప్రయాణికులు హెచ్చరిస్తున్నారు. అయితే, పెయిడ్ పార్కింగ్‌లో బైక్ పార్క్ చేయాలంటే 2 గంటలకు రూ.10, 8 గంటలకు రూ.25, 12 గంటలకు రూ.40 చెల్లించాలంటూ హెచ్‌ఎంఆర్ రేట్లు ఫిక్స్ చేసింది.

# దేశ విభజన గాయాల స్మారక దినం

**టీ మీడియా, ఆగస్టు 14, వనపర్తి బ్యూరో :**

భారతీయ జనతా పార్టీ జిల్లా జిల్లా అధ్యక్షుడు డి నారాయణ ఆధ్వర్యంలో దేశ విభజన గాయాల" స్మారక దినం కార్యక్రమాన్ని హర్ ఘర్ తిరంగా యోజన జిల్లా కన్వీనర్ కే. మాధవరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ మనం మువ్వన్నెల జెండా ఎగురవేసి జరుపుకుంటున్న సంబరాల వెనుక ఎంతో విషాదం ఎంతోమంది త్యాగం తెగిపడిన నరకంతాలు ఉన్నాయని లక్షలాదిమంది భరతమాత ముద్దుబిడ్డలు జైల్లో ఉండి ఉరికంబాలు ఎక్కారని దేశ విభజన సమయంలో పంజాబ్ కి శవాల గుట్టలతో వచ్చిన రైళ్ళని గుర్తుచేసుకుంటే మనుషులు అంత నీచంగా ఉంటారా అనిపిస్తుందని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.స్వాతంత్రోద్యమం జలియన్ వాలా బాగ్ సంఘటన లో వందల మందిని జనరల్ దయ్యర్ కాల్చి చంపితే దానిని చూసిన 11 సంవత్సరాల వయసున్న భగత్ సింగ్ ఆయను చంపేందుకు శపథం పుని చివరికి ఉరి తీసే సమయంలో మీ ఆఖరి కోరిక ఏంటి అంటే.. ఉరికంబం మీద నిలబడి ఊహాగానం చేసేద ఆ ఊహల ఊయలలో మరో జగత్తు వీక్షించెద అని చెప్పిన



మహనీయులు భగత్ సింగ్ సుఖ్దేవ్ ఆజాద్ చంద్రశేఖర్ అని గుర్తుచేశారు.77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇంకా అభద్రత భావం వెంటాడుతుందని ఇది వాంఛనీయం కాదని మోడీ బలహీనపడితే దేశం బలహీన పడుతుందని ప్రజలంతా భావిస్తూ పార్లమెంట్ ఎన్నికల తర్వాత మోదీకి ఇంకా బలం ఇవ్వాల్సి ఉండే అని బాధపడుతున్నారని ప్రపంచంలో భారత దేశానికి గొప్ప స్థానం తీసుకొచ్చిన వ్యక్తి మోదీ అని దానిని కొనసాగించాలంటే ఇంకా కొన్ని చట్టాలు తీసుకొచ్చినప్పుడు మాత్రమే ఇప్పుడున్న అభద్రత భావం పోతుందని పార్లమెంటులో జరుగుతున్న పరిణామాలను చూసి మేధావులు, సంఘసంస్కర్తలు బాధపడుతు న్నారని స్వతంత్ర వేడుకలంటే సంబరాలు మాత్రమే కాదు జరిగిన గాయం అని కూడా గుర్తు చేసుకుంటూ మనమంతా ఉమ్మడిగా ఒక్కతాటిపై లేకపోతే ఏం జరుగుతుందో ఆలోచన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోక్నాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, హిందు వాహిని నాయకులు అభిలాష్, జిల్లా ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ, జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా కార్యదర్శి బోయల రాము పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్, మాజీ జిల్లా కార్యదర్శి పద్మమ్మ, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సూగూరు లక్ష్మి, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు ఆవుల కవిత యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్, పట్టణ ఉపాధ్యక్షులు పిఎం రాము తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు పూనకం..

• బడిలో నాగదేవత గుడి కట్టాలని సందేశం

**టీ మీడియా, ఆగస్టు 14, జగిత్యాల :**



జిల్లా మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఇటీవల వరుస పాముకాట్లు కలకలం రేపుతున్నాయి. ఈ పాముకాట్ల బారినపడి ఇప్పటికే పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు మరణించారు. పలువురు అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలయ్యారు. ఈ నేపథ్యంలో ఆ పాఠశాలలో ఓ మహిళకు ఇవాళ పూనకం వచ్చింది.తాను నాగదేవతనని, ఈ పాఠశాలలో తనకు తావు దొరకక తిరుగుతున్నానని చెప్పింది. తనకు వెంటనే గుడి కట్టించాలని, లేకపోతే ఇలాంటి పాముకాటు ఘటనలు మళ్లీ పునరావృతమవుతాయని హెచ్చరించింది. కాగా, పెద్దాపూర్ గురుకుల స్కూల్లో విద్యార్థుల మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. 10 రోజుల వ్యవధిలోనే ఇద్దరు విద్యార్థులు మృతిచెందగా పలువురు అస్వస్థతకు గురయ్యారు.దాంతో ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గరవుతున్నారు. జూలై 27న పాముకాటుకు గురై ఓ విద్యార్థి మరణించాడు. ఆ ఘటనను మరువకముందే గత శుక్రవారం అనిరుధ్, మోక్షిత్ అనే ఇద్దరు విద్యార్థులను పాము కాటేసింది. దాంతో తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థులను కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఆ తర్వాత వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం జగిత్యాల జిల్లా ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన అనిరుధ్ మృతిచెందాడు. మరో విద్యార్థి మోక్షిత్ పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**టీ మీడియా,ఆగస్టు 14 ,పెదదోర్నాల :**



దోర్నాల లోని స్థానిక బీసీ కాలనీలో యాంటీ లార్వా కార్యక్రమంలో భాగంగా వైద్య సబ్ యూనిట్ అధికారి సిహెచ్ రమేష్ మలేరియా సూపర్వైజర్ ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ. దోమల నివారణ పరిసరాల శుభ్రత పై అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరుగుతూ నిల్వ ఉన్న నీటిని పారబోశారు. వైద్య సబ్ యూనిట్ అధికారి రమేష్ మాట్లాడుతూ. పగటిపూట కుట్టే దోమల వల్ల డెంగు చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలుతాయని నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతాయి అన్నారు. ఇళ్లలో పరిసరాలలో నీరు నిలవ ఉండకుండా చూడాలన్నారు., అనంతరం నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో ఏబేట్ ద్రావణాన్ని పిచ్చి కారి చేశారు, స్థానిక ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు వైద్య సిబ్బంది తెలియ చేశారు, ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండేటట్లు చూసుకోవాలని ఉన్నట్లయితే దోమలు వ్యాపించి అనేక జబ్బులకు కారణం అవుతాయని తెలియజేశారు, ఫ్రైడే డ్రై డే పాటించాలని తెలియజేశారు తద్వారా దోమల వల్ల వచ్చే వ్యాధులను అరికట్టేందుకు వీలుంటుందని మరి ముఖ్యంగా మలేరియాను డెంగ్యూను వ్యాధులను నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందన్నారు అనంతరం బీసీ కాలనీ మహిళలకు పిల్లలకు పెద్దలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం అంగన్వాడి కేంద్రం సెంటర్ కోడ్ 412 సందర్శించి ఆహార పదార్థాలను మరియు, నీటిని పరిశీలించారు అంగన్వాడీ కార్యకర్త పి, మల్లేశ్వరి దేవికి తగు సూచనలు సలహాలు వైద్య సిబ్బంది తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిహెచ్ రమేష్,మలేరియా సూపర్వైజర్ ఇజ్రాయిల్, ఏఎన్ఎం పద్మావతి, ఆశా వర్కర్లు సుకన్య, రాణి, అంగన్వాడి టీచర్ మల్లేశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు,

## పుస్తక సేకరణ ఉత్తమ అభిరుచి

**టీ మీడియా, ఆగస్టు 14, వనపర్తి బ్యూరో :**



విలువైన పుస్తకాలను సేకరించి వాటిని పాఠకులకు అందుబాటులోకి తీసుకురావడం ఉత్తమ అభిరుచి అని జిల్లా విద్యా శాఖాధికారి డాక్టర్ గోవిందరాజు అన్నారు. పాఠశాలలకు పుస్తకాల వితరణ నిమిత్తమై బుధవారం సాహితీ కళా వేదిక అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ తాము సేకరించిన పుస్తకాలను డి ఇ ఓ కు అందజేశారు.ఈ సందర్భంగా డి ఇ ఓ గోవిందరాజు మాట్లాడుతూ నిరుపయోగంగా ఇళ్లలో ఉంచుకున్న పుస్తకాలను సేకరించి వాటిని పాఠకులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని,ఆ కోవలోనే పాఠశాలల విద్యార్థుల కోసం పుస్తకాలను గ్రంథాలయాలకు ఇవ్వడం మంచి పరిణామమని కొనియాడారు .పుస్తక సేకరణ స్ఫూర్తిదాయకమైన అంశంగా పేర్కొన్నారు. ఈనాటి కార్యక్రమంలో ఎ ఎం ఓ మహానంది, ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్ జయశంకర్,సురేందర్ రెడ్డి బైరోజు చంద్ర శేఖర్ కవిరాజు గౌడ్,రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బూట్లు సాక్స్ టై బెల్ట్ లు పంపిణి

• రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 14, వనపర్తి బ్యూరో :**



వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో జడ్పిహెచ్ఎస్ స్కూల్లో పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, మాసిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి బూట్లు సాంక్స్, టై, బెల్ట్ లు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. చిన్నారెడ్డి కి విద్యార్థులు పూలతో స్వాగతం పలికి, గ్రామస్థులు, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సన్మానం చేయడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ కడుకుంట్ల గ్రామం నుండి ఎంతో మంది ఉన్నతవిద్య, ఉద్యోగాలలో, విదేశాలలో సెటిలైన వాళ్ళు ఉన్నారు. అమ్మ ఆదర్శ కమిటీ ల ద్వారా పాఠశాల ను అభివృద్ధి చేయడం జరిగింది. ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం ద్వారా సన్నబియ్యం, మంచి ఆహారాన్ని ఇవ్వడం జరుగుతుంది. విద్యార్థులకు ఏకరూప దుస్తువులను అందిచడం జరిగింది. గతంలో నేను ఎమ్మెల్యే గా ఉన్నపుడు 2 లక్షలతో ఆటస్థలంకు ఇవ్వడం జరిగింది, ఇపుడు కూడా నిధులు కేటాయిస్తాం అని చెప్పడం జరిగింది. గ్రామ నాయకులు, ప్రజలు గ్రామ సమస్యలు, అభివృద్ధి పనుల గురించి తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడుకుంట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి , పెద్దగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి , మాజీ కడుకుంట్ల గ్రామ సర్పంచ్ హరిత బాలకృష్ణ ,పెద్దగూడెం మాజీ సర్పంచ్ జానకి కొండన్న , అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఇందిరమ్మ, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రాములు గౌడ్,సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్యారెడ్డి,వార్డు మెంబెర్ మంద రాములు, మాజీ ఉప సర్పంచ్ కృష్ణ కుమార్ రెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుచ్చా రెడ్డి,చిలుక బాలరాజు, చల్మా రెడ్డి, నాగన్న గౌడ్,పెబ్బేరు మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,దాసరాజుల భాస్కర్, సహదేవుడు, కృపాకర్ రెడ్డి, గద్దం వినోద్, బాలరాజు, నవభారత యూత్ సభ్యులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండండి.

• మధుబాబు యూనియన్ బ్యాంక్ మేనేజర్.

**టీ మీడియా ,ఆగస్టు 14 ,ఓదెల:**



పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ మధుబాబు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించినారు ఆన్లైన్ మోసాల పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ,మొబైల్ కు ఓటిపి వస్తే ఎవరికి చెప్పకూడదని అపరిచితుని వల్ల ఫోన్ కాల్ వచ్చినా ఎలాంటి సమాచారం అందించవద్దని అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని అన్నారు,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని,తెలిపారు ఈ కార్యక్రమంలోమేనేజర్ మధుబాబు,మరియు సబ్ మేనేజర్ శివ, ఫీల్డ్ ఆఫీసర్ ఖేమ్ చంద్, మరియు బ్యాంక్ సిబ్బంది,బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కొత్త పంచాయతీలు

• మున్సిపాల్టీగా ములుగు • గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం

**టీ మీడియా, ఆగస్టు 14, హైదరాబాద్ :**

రాష్ట్రంలో కొత్తగా 223 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. కొత్త పంచాయతీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లాల అధికారులకు ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు కొత్త పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

**12,991కు చేరిన పంచాయతీల సంఖ్య**

కొత్త పంచాయతీల ఏర్పాటుతో తెలంగాణలో పంచాయతీల సంఖ్య 12,991కు చేరింది. ఇప్పటి వరకు 12,769 గ్రామ పంచాయతీలు ఉండేవి. కొత్తగా 223 పంచాయతీలను ఏర్పాటు చేశారు. అలాగే ఒక పంచాయతీని మున్సిపాల్టీగా ఏర్పాటు చేశారు. దీంతో పంచాయతీల సంఖ్య 12,991కు చేరింది.

**మున్సిపాలిటీగా ములుగు**

ములుగు మేజర్ గ్రామ పంచాయతీని మున్సిపాల్టీగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త పంచాయతీల ఏర్పాటుతోపాటు జిల్లా కేంద్రమైన ములుగును కూడా మున్సిపాల్టీగా ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వుల్లో వివరాలున్నాయి.

**గత ప్రభుత్వ హయాంలో..**

%గత ప్రభుత్వ హయాంలో కొత్తగా 223 గ్రామ పంచాయతీలను చేయాలని ప్రతిపాదిస్తూ అసెంబ్లీ, మండలి బిల్లును ఆమోదించాయి. ఆ బిల్లును అప్పటి గవర్నర్ తమిళిసై పెండింగ్‌లో పెట్టారు. ఆ తర్వాత వచ్చిన గవర్నర్ ఈ బిల్లుకు ఆమోదం తెలపడంతో కొత్త పంచాయతీలపై రేవంత్ సర్కారు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

## అన్న క్యాంటీన్ల కి చంద్రబాబు సతీమణి రూ. 1 కోటి విరాళం

**టీ మీడియా,ఆగస్టు 14, అమరావతి:**




రూ. 5కే భోజనం అందించే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. గతంలో టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ క్యాంటీన్లను ఆగస్టు 15వ తేదీ నుంచి మళ్లీ పునఃప్రారంభిస్తున్నారు. తొలి విడతలో భాగంగా కొన్ని పట్టణాల్లో అన్న క్యాంటీన్లు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా గురువారం అన్న క్యాంటీన్లు ప్రారంభంకానున్నాయి.ఇందుకు సంబంధించి అధికారులు ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. కాగా ఈ నేపథ్యంలో అన్నక్యాంటీన్లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి విరాళం అందించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రూ.1 కోటి విరాళాన్ని ప్రభుత్వానికి అందించారు. ఈ మేరకు కోటి రూపాయల చెక్కున ఉండవల్లి నివాసంలో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకు అందించారు. పేదల కడుపునింపేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అన్నక్యాంటీన్లు ఎంతో గొప్ప కార్యక్రమం అని ఈ సందర్భంగా భువనేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనేది స్వర్గీయ ఎన్టీఆర్ నినాదమని చెప్పుకొచ్చారు.ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదల ఆకలి తీర్చడానికి తలపెట్టిన ఈ కార్యక్రమానికి తన వంతు మద్ధతుగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఈ విరాళం అందించినట్లు భువనేశ్వరి చెప్పుకొచ్చారు. ఇక రూ. 5కే ఆకలి తీర్చడం అనేది ఎంతో గొప్ప కార్యక్రమన్న భువనేశ్వరి.. పేదలకు, రోజు కూలీలకు, కార్మికులకు ఈ అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.పేదల జీవన ప్రమాణాలు పెరిగేలా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏపీ ప్రభుత్వానికి ధన్యవాదాలతో పాటు అభినందనలు తెలియజేశారు. ఎన్ని సంక్షేమ పథకాలున్నా పేదల కడుపు నింపే అన్నక్యాంటీన్ లాంటి కార్యక్రమం మహోన్నతమైదని భువనేశ్వరి అభిప్రాయపడ్డారు. పేదల కోసం ప్రభుత్వం మరిన్ని మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని తాను ఆకాంక్షిస్తున్నట్లు భువనేశ్వరి చెప్పుకొచ్చారు.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలు

• సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**టి మీడియా, ఆగస్ట్ 14,హైదరాబాద్:**



తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై కొన్నాళ్లుగా వివాదం నడుస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, సత్యనారాయణను నామినేట్ చేశారు. అయితే.. ఆ లిస్ట్‌ను గవర్నర్ తిరస్కరించడంతో దాసోజు శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టుకు వెళ్లారు.ఈ కేసు కోర్టులో ఉండగానే.. కొత్తగా కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లను నామినేట్ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. కొత్త పేర్లకు గవర్నర్ కూడా ఆమోదముద్ర వేశారు. దీన్ని సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. దాంతో, కొత్త ఎమ్మెల్సీలతో ప్రమాణ స్వీకారం చేయించొద్దని ఆదేశాలిచ్చింది హైకోర్టు.దాసోజు శ్రవణ్, కూర సత్యనారాయణ ఎన్నికను పునఃపరిశీలించాలని సూచించింది తెలంగాణ హైకోర్టు. అదే టైమ్‌లో కోదండరామ్, అమీర్ అలీఖాన్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఇచ్చిన గెజిట్‌ను కొట్టేసింది. దాసోజు శ్రవణ్, కూర సత్యనారాయణ నియామకాన్ని కొట్టివేసే అధికారం గవర్నర్‌కు లేదన్న హైకోర్టు.. ఫైల్‌ను కేబినెట్‌కు తిప్పిపంపాలే గాని తిరస్కరించకూడదని వ్యాఖ్యానించింది. హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుపైనే ఇప్పుడు స్టే విధించింది సుప్రీంకోర్టు.కొత్త ఎమ్మెల్సీల నియామకాన్ని అడ్డుకుంటే%ా% ప్రభుత్వం, గవర్నర్ హక్కులను హరించినట్టు అవుతుందని వ్యాఖ్యానించింది సుప్రీం. ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం ప్రభుత్వం విధి అని పేర్కొంది. అయితే, కొత్తగా ఎమ్మెల్సీలను నియమించకుండా స్టే విధించాలన్న పిటిషనర్ తరపు న్యాయవాది విజ్ఞప్తిని తోసిపుచ్చింది సుప్రీం. గవర్నర్ నిర్ణయాన్ని తాము అడ్డుకోలేమని చెప్పింది.కేసు విచారణను నాలుగు వారాలు వాయిదా వేసిన సుప్రీం.. ప్రతివాదులుగా ఉన్న గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్సీల నియామకంలో ఏ చర్యలు తీసుకున్నా తుది ఉత్తర్వులకు లోబడి ఉంటుందని తేల్చిచెప్పింది.

## స్వాతంత్ర్యం విద్యార్థుల కర్తవ్యం

• శుభాకాంక్షలు రాష్ట్ర డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 14, వనపర్తి బ్యూరో :**



స్వాతంత్ర్యం నా జన్మహక్కు అన్నారు బాలగంగాధర తిలక్. మనదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో త్యాగధనులు తమ ధనాన్ని, ప్రాణాలను అర్పించారు. వారి కృషి ఫలితంగా మనం బ్రిటిషుపాలన నుండి విముక్తమయ్యాం. స్వాతంత్ర్యం పొంది ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పరచుకొన్నాం. ప్రజలచేత ఎన్నికైన ప్రతినిధులు ప్రజలకోసం, ప్రజాసంక్షేమంకోసం ప్రభుత్వ రథాన్ని నడిపిస్తున్నారు.

దేశంలోని ప్రతివ్యక్తికి మన రాజ్యాంగం కొన్ని హక్కులు ప్రసాదించింది. ప్రతివ్యక్తి తాను నమ్మిన సిద్ధాంతాన్ని అవలంభించవచ్చు. నచ్చిన వృత్తిని స్వీకరించవచ్చు. దేశంలోని ఏ ప్రాంతానికైనా వెళ్ళవచ్చు. తన భావాలను స్వేచ్ఛగా వెల్లడిచేయవచ్చు. ఆస్తిని సంపాదించుకోవచ్చు, విద్యనార్జించవచ్చు., ఇట్లు లభించిన స్వాతంత్ర్యాన్ని జాగ్రత్తగా ప్రతివ్యక్తి వినియోగించుకోవాలి. చదువులు పూర్తియైన తర్వాత నిజాయితీతో పనిచేస్తూ దేశానికి కీర్తిప్రతిష్ఠలు తేవాలి. హెూమ్గార్డ్స్ బృందాల్లో చేరడం, సైనిక శిక్షణ పొందడంద్వారా అత్యవసర సమయాల్లో దేశరక్షణ వ్యవస్థలో భాగస్వాములు కావచ్చు. ఆరోగ్యవంతులైన విద్యార్థులు దేశరక్షణ బలగాల్లో చేరి సరిహద్దులను రక్షించవచ్చు.స్వాతంత్ర్యం యొక్క విలువను, గొప్పదనాన్ని గుర్తించి దేశద్రోహులను ఎదుర్కొనడానికి విద్యార్థులు ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉండాలి. సామాజిక దురాచారాలను నిర్మూలించే ప్రయత్నం చేయాలి. నిజమైన స్వతంత్ర పౌరులుగా, అంకితభావంతో మనగల్గితే దేశ స్వాతంత్ర్యాన్ని రక్షించిన వారేవంతం అని రాష్ట్ర ఏఐపిసి మెడికల్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డిఅన్నారు.

## తహసిల్దార్ ను కలిసిన నాయకులు

**టీ మీడియా, ఆగస్టు 14, మహానంది:**



మహానంది మండలం నూతన తహసిల్దార్ రమాదేవిని జనసేన మండల నాయకులు తహసిల్దార్ కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం తాహసిల్దార్ ను జనసేన నాయకులు మారెడ్డి రామయ్య, మల్లిఖార్జున కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మండలంలోని పలు ప్రజా సమస్యల గురించి తహసిల్దార్ తో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో శివ,గురునాద్, విజయ్, హరి తదితరులు పాల్గొన్నారు.న రమాదేవిని బుధవారం మసీదుపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## జన్మదిన వేడుకలో పాల్గొన్న జిల్లెల

**టీ మీడియా, ఆగస్టు 14, వనపర్తి బ్యూరో :**

పెద్దగూడెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాములు యాదవ్ కూతురు కొడుకు పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి .చిన్నారెడ్డి పుట్టినరోజు సందర్భంగా బాబు ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జానకి కొండన్న, వెంకటయ్య, సత్యారెడ్డి, ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, సహదేవుడు, కృపాకర్ రెడ్డి, గద్దం వినోద్, సురేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎండపల్లిలో హర్ గర్ తిరంగ యాత్ర

**టీ మీడియా, ఆగస్టు 14,ఎండపల్లి:**



78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత దేశ ప్రధాని నరేంద్రమోడీ పిలుపుతో ఎండపల్లి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా వివేకానంద యూత్ బిల్డింగ్ నుండి రాజరాంపల్లి మీదుగా వందే మాతరం నినాదాలతో ఎండపల్లి గ్రామ పంచాయతీ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు డాక్టర్ నగేష్ తిరుపతి,రాజేందర్,కిరణ్,స్వామి,రవి,రాజేశం,సతీష్,చంద్రయ్య,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈడీ డైరెక్టర్‌గా రాహుల్ నవీన్ నియామకం..

**టీ మీడియా, ఆగస్టు 14, న్యూఢిల్లీ :**




ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫుల్‌టైమ్ డైరెక్టర్‌గా రాహుల్ నవీన్ నియామకమయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేబినెట్ నియామకాల కమిటీ బుధవారం ఆయనను ఈడీ డైరెక్టర్‌గా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఇండియన్ రెవెన్యూ సర్వీస్‌కు చెందిన 1993వ బ్యాచ్ అధికారి. ఈడీ డైరెక్టర్‌గా పని చేసిన సంజయ్ కుమార్ మిశ్రా పదవీకాలం గతేడాది సెప్టెంబర్ 23తో పదవీకాలం ముగిసింది. ఆయన స్థానంలో యాక్టింగ్ డైరెక్టర్‌గా నవీన్ బాధ్యతలు చేపట్టారు. గతంలో సంజయ్ మిశ్రా ఆధ్వర్యంలో రాహుల్ నవీన్ సైతం సేవలందించారు. ఇక రాహుల్ నవీన్ రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతున్నారు. లేదంటే తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు పదవిలో కొనసాగనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. 57 ఏళ్ల నవీన్ 2019 నవంబర్‌లో ఈడీలో స్పెషల్ డైరెక్టర్‌గా చేరారు.ప్రస్తుతం దేశంలోని వందకుపైగా రాజకీయ నేతల కేసులను కేంద్ర దర్యాప్తు సంస్థ విచారిస్తున్నది. ఇక ఐఆర్ఎస్ అధికారి విషయానికి వస్తే ఐఐటీ కాన్పూర్‌లో బీటెక్, ఎంటెక్ పూర్తి చేశారు. మెల్‌బోర్న్‌లోని స్విన్బర్న్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఎంబీఏ పట్టా అందుకున్నారు. ఆయనకు అంతర్జాతీయ పన్నుల విషయాల్లో మంచి అనుభవం ఉన్నది. దాదాపు 30 సంవత్సరాలుగా ఐటీ విభాగంలో సేవలందిస్తూ వస్తున్నారు. అంతర్జాతీయ పన్నుల విభాగంలో ఆయన పనిచేసిన కాలంలో వోడాఫోన్ కేసుతో సహా అనేక ఆఫ్‌షోర్ లావాదేవీలపై సందేహాలు లేవనెత్తింది. ఈ ఏడాది పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాళీ ఘటనలో ఆయన ఆధ్వర్యంలో అధికారుల బృందం భయపడకుండా పని చేసింది. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం )లోని పౌర నిబంధనలతో పాటు మనీలాండరింగ్ నిరోధక చట్టం ఫ్యుజిటివ్ ఎకనామిక్ అఫెండర్స్ చట్టం అనే రెండు క్రిమినల్ చట్టాల కింద ఈడీ ఆర్థిక నేరాలపై

## రాజ్యసభ కాంగ్రెస్ అభ్యర్థిగా అభిషేక్ సింఘ్వీ

**టీ మీడియా, ఆగస్టు 14,హైదరాబాద్ :**



కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అభిషేక్ సింఘ్వీ రాజ్యసభ కు ఎన్నికకానున్నారు.. తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్న కె కేశవరావు తన రాజ్య సభ సభ్యత్వానికి ఇటీవల రాజీనామా చేశారు.. దీంతో ఈ స్థానానికి నిర్వహించే ఉప ఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ నేడు నోటిపికేషన్ విడుదల చేసింది.. ఈ స్థానానికి సెప్టెంబర్ మూడో తేదిన అవసరమైతే ఎన్నిక జరుపుతారు.. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేడు తమ అభ్యర్థిని ప్రకటించింది.. సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ కి అవకాశం కల్పించింది.ఆయన ఈ నెల 21వ తేది లోగా నామినేషన్ దాఖలు చేయనున్నారు.. ప్రస్తుత అసెంబ్లీలో కాంగ్రెస్ కు ఉన్న బలం దృష్ట్యా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలున్నాయి.

## సుంకిశాల ఘటనలో సిజిఎం, జిఎంతో సహా పలువురు సస్పెండ్

**టీ మీడియా, ఆగస్టు 14, హైదరాబాద్ :**



సంకిశాలలో నిర్మాణంలో ఉన్న సేఫ్టీ వాల్ కూలిన ఘటనలో ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది.. ఈ ఘటనకు భాధ్యులైన వారిపై సస్పెండ్ వేటు వేసింది..ఇక ప్రాజెక్ట్ డైరెక్టర్ పై బదిలీ వేటు వేసింది.. ఈ మేరకు పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఉత్వర్వులు జారీ చేశారు.. ఇది ఇలా ఉండగా ప్రమాదంపై దర్యాప్తు కోసం లమండలి ఉన్నత స్థాయి అధికారులతో కమిటిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.. నేడు ఆ కమిటీ రిపోర్ట్ ప్రభుత్వానికి సమర్పించింది.. విధులలో ఉన్న అధికారులు నిర్లక్ష్యం వహించడంతోనే ప్రమాదం జరిగిందని నివేదిక తేల్చింది.. దీంతో ప్రాజెక్టు డైరెక్టరు సుదర్శన్ పై బదిలీ వేటు వేసింది. ఆయననునాన్ ఫోకల్ పోస్టుకు బదిలీ చేశారు.. ఇక ప్రాజెక్టు కన్స్ట్రక్షన్ సర్కిల్ %-% 3 (సుంకిశాల) సీజీఎం కిరణ్ కుమార్, జీఎం మరియా రాజ్, డీజీఎం ప్రశాంత్, మేనేజర్ హరీష్ లు సస్పెండ్ చేసింది.. అలాగే నిర్మాణ సంస్థకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు దానం కిషోర్.